# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**

మూడ్రోజుల క్రితం అక్క ఫోన్ చేసినపుడు మాటల సందర్భంలో గుర్తుచేసింది ఈ నెల 18న అమ్మ పుట్టినరోజని. అప్పట్నించీ నేను నిర్విరామంగా ఆలోచిస్తూనే ఉన్నాను. ఈసారి నేను ఉద్యోగంలో చేరాక మొదటిసారి వచ్చిన అమ్మ పుట్టినరోజుకి ఏం ప్రజంటేషన్ పంపాలా అని.

నా ఆలోచనలు ఓ కొలిక్కి రావడంలేదు. అక్కయితే గ్రీటింగ్ పంపుతానని చెప్పింది. తను పెళ్లయ్యాక నాలుగేళ్లనించీ అలాగే చేస్తోంది. నిన్న నేను కూడా మార్కెట్‌కి వెళ్లొచ్చా గ్రీటింగ్‌కార్డు కొందామని. ఎన్నిరకాల ఆర్టులు, ఎంత విలువైనకార్డులు చూసినా నాకు సంతృప్తి కలగడంలేదు.


ఈరోజు చీరలకొట్లచుట్టూ తిరిగొచ్చా మంచి చీర కొని పంపుదామని. ఊహూ... అదీ సరిపడడంలేదు.

వస్తూ వస్తూ ఇంకో ఐడియా వేశా. అమ్మని ఆశ్చర్యంలో ముంచెత్తి, ఆవిడ ఆనందానికి అవధులు లేకుండా చేసేలా ఓ గోల్డ్ చెయినో, రింగో పంపిద్దామని. ఉహూ... అదీ నచ్చలేదు.

ప్లానులన్నీ ఫ్లాపయ్యాక పండుగకి ఇంకా రెండురోజులే వ్యవధి ఉండడంతో ఉక్కిరిబిక్కిరవుతూ మేడపైకి ఎక్కి కూర్చున్నా- నా ఆలోచనలకి ఈ చల్లని సంధ్యలో ఏమైనా తుదిరూపం వస్తుందేమోనని ఆశపడుతూ. నాకు ఏ ఐడియా ఎందుకు నచ్చట్లేదో అర్థంకాకుండా పోతోంది. ఆడవాళ్ళు కోరుకునేది చీరలూ, నగలూ లాంటి ప్రజంటేషన్లే కదా! మరవి అమ్మ విషయంలో పొసగని విషయాలుగా నాకెందుకు అనిపిస్తున్నాయో

## అమ్మ కానుక

– పి. పవన్





## తోడు

''ఏవండీ! ఆఫీసుకు ఒక వారం సెలవు పెట్టండి'' అంది భార్య.

''ఎందుకు?''

''టీవీలో మంత్రాల మరిడమ్మ సీరియల్ చూడ డానికి భయంగా ఉందండీ. తోడుంటారని!'' అంది భార్య.

## తెలివి

''ఏమయ్యా యస్ఐ! అన్ని దొంగతనాలు చేస్తున్న ఆ దొంగను ఎందుకు పట్టుకోలేకపోతు న్నావు?'' అన్నాడు సిఐ.

''వాడు చాలా తెలివైనవాడు సార్!''

''ఇక చెప్పకు. అర్థమైంది. తెలివైనవాడెవడో, తెలి విలేనివాడెవడో నాకిప్పుడు తెలిసింది'' అన్నాడు సిఐ.

-కలవకుంట్ల గురునాథపిళ్లై (మదనపల్లె)

## అర్థం

''ఉప్మాలో ఇంత పొడవైన వెంట్రుక వచ్చింది. అంటే దీని అర్థం ఏమిటయ్యా?'' కోపంగా అడి గాడు అప్పారావు.


''ఆ మాత్రం తెలియకపోతే ఎలా సార్? అది ఆడవాళ్లు చేసిన ఉప్మా'' తాపీగా బదులిచ్చాడు సర్వర్.

## ఈగలు

''టేబుల్ దగ్గర ఇన్ని ఈగలుంటే ఎలా టిఫిన్ చేయమంటావయ్యా?'' విసుగ్గా అన్నాడు అప్పా రావు.

''ఎన్ని ఈగలుండాలో ఉంచుకుని మిగతావాటిని తరిమేయండి సరిపోతుంది'' తాపీగా బదులిచ్చాడు సర్వర్.

- శ్రీనివాస్ వల్లాల (నారాయణఖేడ్)




అర్థంకావడం లేదు.

• • •

ఈ ప్రపంచంలో నాకెంతోమంది మిత్రులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు వగైరా ఉన్నారు గానీ, జీవితమంతా నేను పూజించే ఒకే ఒక్క కనిపించే దేవత మా అమ్మ. బహుశా సమాజంలో ప్రతి ఒక్కరికీ అమ్మ అలాంటి సెత్తే కావచ్చు గానీ, నా కారణాలు నాకున్నాయి. మిగతా వందలాది కారణాలు నేనిప్పుడు చెప్పను గానీ జీవితాంతం నా మనసునుంచి చెదరని ముచ్చటగా మూడు సంఘటనలు మరోసారి మననం చేసుకుంటాను.

ఒకటి...

నాకు ఏడేళ్లప్పుడు అంటే ఇప్పటికి పద్దెనిమిది సంవత్సరాల క్రితం నాన్న నన్ను మొదటిసారి కొట్టారు. ఎందుకో తెలుసా? అమ్మని నేను చెంపమీదకొట్టి, జుత్తు లాగినందుకు.

మరి కొట్టరేమిటి? నేను మట్టుగిన్నెలో ఉసిరికాయలు పోసుకుని తింటుంటే నాన్నా వాళ్ల స్టూడెంట్స్ వచ్చారు. అమ్మ నా గిన్నెలోంచి కొన్ని కాయలు తీసి వాళ్లకి పంచింది. కోపిష్టివాడిగా అప్పటికే బాగా 'ఎస్టాబ్లిష్' అయిపోయిన నాకు కోపం రావడానికి ఎంతసేపు పడుతుంది? రెండోసారి నా గిన్నెలో చెయ్యి పెట్టడానికి వంగినపుడు అమ్మ చెంపమీద కొట్టి, జుత్తు పట్టుకులాగాను.

''ఆయ్ ...వెధవా...రోజురోజుకీ పెట్రేగిపోతున్నావ్'' అంటూ కసిరి విదిలించుకుంది. ఆతర్వాత సాయంత్రం నాన్న ఇంటికొచ్చి, స్నానం చేశాక కాఫీ అందిస్తూ అమ్మ ఫిర్యాదు చేసింది. ''వాడు చూడండి. రోజురోజుకీ రౌడీ వేషాలు పెరుగుతున్నాయ్. వాడి గిన్నెలోంచి ఉసిరికాయలు తీశానని నన్నే చెంపమీద కొట్టాడు''అంటూ.

అంతే– నాన్న ఉగ్రనరసింహావతారం ఎత్తడానికి ఎన్ని క్షణాలు పట్టిందో ఖచ్చితంగా చెప్పలేను గాని కప్పుడు కాఫీ నా ఒళ్లంతా పడి చిమచిమకాలిపోవడం, ఆయన నన్ను అమాంతం ఎత్తి కింద పడెయ్యడం, నేనెళ్లి దీపం బుడ్డీ మీద పడి అది పగిలి నాకు పెంకులు గుచ్చుకోవడం ఇప్పటికీ గుర్తే. నా నిక్కరు తడిసిపోవడం కూడా జ్ఞాపకముంది.

అప్పుడు అమ్మ ఏం చేసింది. కళ్ళ వెంట నీళ్లు కుక్కుకుంటూ నన్నెత్తుకుంది. నాన్న కోపం ఎంత మాత్రం తగ్గలేదు. ఆయన అమ్మ దగ్గర్నుంచి నన్ను లాగుతుంటే అమ్మ ఏమందో తెల్సా?

''వాడు నాకు కొడుకండీ. కొట్టే అర్హత మీకు లేదు. మీకు వాడి అల్లరిగురించి చెప్పి నేనే తప్పుచేశాను'' అంది. అప్పుడు అమ్మా, నాన్నకి మధ్య ఏదో గొడవైన సంగతి లీలగా గుర్తుంది గానీ సారాంశం నాకు తెలీదు.

ఆ తర్వాత అమ్మ నన్ను అక్కునచేర్చుకుని ఒంటిమీద కాలిన దెబ్బలకి బర్నాల్ రాయడం, ఆ రాత్రి నేను కలవరిస్తుంటే విభూతి, కుంకుమబొట్లు పెట్టడం, మధ్యమధ్యలో కోడి కుండలో నీళ్ళు తాగించడం నా మదిలో ఎప్పుడూ మెదులుతూనే ఉంటాయి. తెల్లవారాక నేను చూసిన అమ్మ ఎర్రటికళ్ళు, వాచిన ముఖాన్ని ఎప్పటికైనా ఎలా మరువగలను.

రెండు...

నేను టెన్త్ క్లాస్ ఫస్ట్ క్లాస్‌లో పాసై, ఇంటర్లో చేరడానికి నాన్న జేబు పరిస్థితి అనుకూలించకపోవడంతో నిస్పృహకి గురయ్యాను.

ఆ కోపంలోనే కదా నాన్నని నేను ''మరి పిల్లల్ని పెంచి పోషించలేనప్పుడు ఎందుక్కన్నావ్'' అని ముఖాన నిలబెట్టి మరీ నిలదీసింది. నాన్న ఏం చెబుతారు? తలొంచుకు కూర్చున్నారు. అప్పుడు అమ్మ తన చెవిపోగులు, ఇంకా చిన్న వస్తువులూ తనే స్వయంగా తీసుకెళ్లి కుదువబెట్టి డబ్బులు తెచ్చింది. ''ఇంద, తీసుకెళ్లి వాణ్ణి కాలేజీలో చేర్చి రండి. ఈరోజు మంచిది'' అని అమ్మ నాన్న చేతికి డబ్బులిస్తుంటే ఆయనతో పాటు నా కళ్లలోనూ నీళ్లు తిరిగాయి.

''అమ్మా...'' అని నేను ఏడుపు లంకించుకుంటే ఓదారుస్తూ అంది, ''తప్పు నాన్నా. మగపిల్లాడివి. అలా ఏడవకూడదు. ఐనా ఇప్పుడేమైందని. ఇవన్నీ మన లాంటి మధ్యతరగతి ఇళ్లలో సహజం. రేపు నువ్వు కూడా మీ నాన్నగారిలాగే ముందుచూపు లేకుండా వ్యవహరిస్తే నీ బిడ్డల కోసం మీ ఆవిడా ఇలాగే చెయ్యాల్సి వస్తుంది...'' ఆవిడకీ కళ్లల్లో నీళ్ళు తిరిగాయి. మాట బొంగురుపోయింది.

అమ్మ ఒంటిమీద వస్తువులు తాకట్టుపెట్టిన సొమ్ముతో చదువుకోవడానికి నేను ససేమిరా అంటే అమ్మ చెప్పింది ''అలాంటి సెంటిమెంట్లతో నీ జీవితాన్ని నాశనం చేసుకోకూడదు నాన్నా. అంతగా అయితే, పోనీ నువ్వు రేపు బాగా చదివి, మంచి ఉద్యోగంలో చేరకానికంకా మంచి నగలు చేయించిపెట్టు. అయినా తల్లుల ఒంటిమీద బంగారాలు పిల్లల భవిష్యత్తు బంగారం చేయడానికి ఉపయోగిస్తే అమ్మలకెంత ఆనందమో తెలుసా నీకు? నిరుపయోగంగా ఒంటిమీద పడుండడానిక్కాదురా ఇవ్వన్నీ'' అమ్మ నన్ను బ్రహ్మాండంగా కన్విన్స్ చేసింది.

మూడు...

కిందటేడాది హైదరాబాద్‌లో నాకు ఉద్యోగం వచ్చినప్పుడు కూడా ఇంట్లో పరిస్థితిలో మార్పేంలేదు. నాన్న ఆదాయం గతంకంటే యాభై శాతం, ఇంటిఖర్చులు వందశాతం పెరిగాయి.

నేను హైదరాబాద్ రావడానికే డబ్బులు వెతుక్కోవాల్సిన పరిస్థితిలో ఇక ఇక్కడ గది తీసుకుని, సామాను కొనుక్కోవడం... అంతా అయ్యే పనిలా అన్పించలేదు. చివరికి ఇక్కడికి రావడం మానేద్దామనుకుంటుంటే అమ్మ మూడువేలు తెచ్చి ఇచ్చింది. ఎట్లా తెచ్చావంటే చెప్పలేదు గానీ ''ఇవ్వన్నీ మామూలే నాన్నా. నువ్వు ఉద్యోగంలో చేరి స్థిరపడ్డావంటే చాలు. ఈ సమస్యలన్నీ అవే తీరతాయి'' అని సర్దిచెప్పింది.

నేను ప్రయాణమవుతుంటే వాకిట్లో కూర్చుని అమ్మా నాన్నా మాట్లాడుకుంటున్నారు.

''మీరు ఊర్కోండి. వాడిప్పుడిది వింటే అసలు పె

నంటాడు. పిల్లాడి జీవితం ముఖ్యమండీ. నాతాళి ఇప్పుడెవరు చూడొచ్చారు. బంగారపు సూత్రంకంటే పసుపుకొమ్ము నాకు మరింత పవిత్రంగా కన్పిస్తుంది. రేపు చూడండి. వాడు ఇంతకిన్నిరెట్లు బంగారం కొనిపెడతాడు''

నేను కళ్లనీళ్ళు తుడుచుకున్నాను కానీ, ఆ డబ్బు వద్దని, వెళ్లనని వాదన పెట్టలేదు. మా కుటుంబ పరిస్థితులు మారాలంటే నాకు ఉద్యోగం రావడం కూడా అవసరమే. అందుకే బ్యాగ్ సర్దుకుని ఏమీ ఎరగని అమాయకుడిలా అమ్మా, నాన్న కాళ్లకి నమస్కారం చేసి ప్రయాణం కట్టా. ఆఫ్‌కోర్స్ అమ్మ సూత్రాలు విడిపించడానికి నాకు మూడునెలలు పట్టింది.

ఇలాంటి త్యాగాలెన్నో చేస్తేనే మా అమ్మ నన్ను, మిగతా ముగ్గురు పిల్లల్ని ఓదారి చేసింది. మమ్మల్ని పోషించడానికి తన ఆత్మాభిమానాన్ని కూడా తృణప్రాయం చేసిన సంఘటనలు నాకు ఊహతెలిశాకే కోకొల్లలు చూశాను.

కానీ, కిందటిసారి ఇంటికి వెళ్లినప్పుడు మాత్రం నేనున్న మూడ్రోజులూ అమ్మ నా పెళ్లి గురించే పోరుతుంటే మాత్రం నేను కొంచెం గతుక్కుమన్నాను. ఈ విషయంలో అమ్మకి నాకు అభిప్రాయభేదాలు ఏర్పడతాయని కూడా ఊహించాను.

ఎందుకంటే-

నేనిక్కడ ఒకమ్మాయిని ప్రేమిస్తున్నాను. ప్రేమ ఇంకా ఉభయపక్షం కాలేదనుకోండి.

ఆ విషయమే నా చిరకాలమిత్రుడు వేణుతో చెప్పాను. వాడుకూడా అమ్మలాగే జోరిగలా నన్ను పోరుతుంటే-

నేను ఇప్పుడున్న సంకటస్థితిని కూడా వాడికి చెప్పాను. నా పెళ్లి ద్వారా వచ్చే కట్నం డబ్బుతో అక్క పెళ్లి తాలూకు, ఇతరత్రా బాకీలు తీర్చాలని అమ్మా, నాన్న కోరుకుంటారనే నా అంచనాని, నా ఈవ్యవహారం వాళ్లకి మనస్తాపం కలిగించి తీరుతుందన్న ఆందోళనని వాడికి చెప్పినప్పుడు ''ఐనా సరే, నీ మనసుకు నచ్చిన అమ్మాయి కదా, ఆమె అభిప్రాయం తెలుసుకోలేకపోయావా'' అని సలహా ఇచ్చాడు.

అందుక్కూడా నాకో అడ్డంకి ఉంది. ఆమెను కేవలం నా జీవితభాగస్వామిగా మా ఇద్దరి ఆనందాతిరేకాల భవిష్యత్తు కోసం మాత్రమే ఆహ్వానించబోను. అమ్మా, నాన్న బతికున్నంతకాలం వాళ్లని చూసే సంస్కారం కూడా ఆమెలో ఉంటేనే తనని పెళ్లాడాలని నేను స్పష్టమైన అవగాహనతో ఉన్నాను. ఒకవేళ ఆమెకు నేను అంగీకారమైనా, నా షరతు అంగీకారయోగ్యం కాకపోతే ఆమెని మరచిపోవచ్చని నిర్ణయించుకున్న విషయాన్నీ వేణుకి చెప్పాను.

జ్ఞాపకాల 'తేరణాల' నుంచి బైటపడ్డాక తాజాగా నాకో ఐడియా వచ్చింది. ఆ తర్వాత నామీద నాకే నవ్వొచ్చింది, సిగ్గేసింది- ఈ రియలైజేషన్ ఇంత దాకా రానందుకు.

అమ్మకి చీరలో, నగలో, గ్రీటింగ్‌కార్డులో కొనాలని, పంపాలని ఆలోచనలు చేయడమే తప్ప స్వయంగా నేనే వెళ్లి అమ్మకి శుభాకాంక్షలు చెప్పాలన్న ఆలోచన నా మనసుకి ఎంతో ఆహ్లాదాన్ని కలిగించింది.

''అవును. నన్ను ప్రత్యక్షంగా చూడడానికి మించిన ఆనందాన్నిచ్చే గిఫ్ట్ ఏముంటుంది అమ్మకి'' అనుకుంటూ రూమ్ తాళం వేసి, ఆఫీసుకి వెళ్లా- సెలవు పెట్టడానికి.

'లీవ్ ఫాం' నింపుతుంటే ''హలో కుమార్ ఈ లెటర్ చదువు'' అంటూ లక్ష్మి ఓ ఉత్తరం అందించింది.

ఓపెన్ చెయ్యగానే ''అమ్మా లక్ష్మీ'' అని సంబోధన చూసి, సభ్యత కాదని ఇతరుల ఉత్తరాలు చదివే అలవాటు లేని నా గొప్ప సంస్కారం గురించి ఆమెకి చెప్పా. ''నేనే చదవమని ఇచ్చాను కదా. చదువు'' అని ఆమె చెప్పాక చదవడం ప్రారంభించా.

''తల్లీ, నేను మీ కొలీగ్ కుమార్ తల్లినమ్మా. నీమీద వాడు ఎంత ప్రేమ పెంచుకున్నాడో వాడి మిత్రుడి ద్వారా ఈ మధ్యనే తెలుసుకున్నాను. ఐతే, పిచ్చి సన్నాసి మా గురించి ఆలోచిస్తున్నాడట. చూడమ్మా! ఈ కాలం మగపిల్లలు వాళ్ల తల్లిదండ్రుల్ని బాగా చూసే అమ్మాయి భాగస్వామిగా రావాలని ప్రత్యేకంగా వెదుక్కుంటున్నారు. వాళ్ల పిచ్చిగానీ, ఎవరు మాత్రం అమ్మా నాన్నల్ని ఎన్నాళ్లని దగ్గరుంచుకోగలుగుతారు. ఎవరి జీవితాలు వాళ్లకే భారమవుతున్న ఈ రోజుల్లో. ఉడుకురక్తం, అర్థంలేని ఆశలూను.

తల్లిదండ్రులుగా మాలాంటి వాళ్లం ఏం కోరుకుంటున్నామో తెలుసామ్మా? డబ్బుల కోసం కక్కుర్తి పడి మాకు నచ్చిన పెళ్లిళ్ళు చేసి, పిల్లలు పెళ్లయిన మూడో రోజు నుంచే ఎడమొగం పెడమొగాలు వేసుకుని తిరిగే స్థితి తేకూడదని. అమ్మాయి, అబ్బాయి వాళ్లుగా ఇష్టపడి పెళ్లి చేసుకుంటే ఆ బంధం కలకాలం నిలుస్తుంది, జీవితాలు ఆనందంగా నడుస్తాయి.

ఇంతకీ మా వాడి విషయంలో నేను నీకు ఒక్క సంగతి చెప్పాలనుకుంటున్నాను. వాడి తల్లినని చెప్పుకోవడం లేదుగానీ, వాడు చాలా మంచివాడమ్మా. చిన్న వయసులో కష్టసుఖాలు కాచి వడబోయడమేకాక, మేం వాడికి చేదు అనుభవాలు తప్ప ఏం మిగల్చకపోయినా మా పట్ల వాడి ఆప్యాయత చూడు.

తల్లీ, నీకు కూడా వాడు అన్ని విధాలా నచ్చితేనే మీరు పెళ్లి చేసుకోవచ్చు. మావాడు నీ దగ్గర తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసేటప్పుడు తన షరతు గురించి కూడా ప్రస్తావిస్తాడు. మాటవరసకి ''సరే'' అంటే నీకు వచ్చే నష్టమేం లేదమ్మా. మేమెలాగూ ఈ ఊరు విడిచి అక్కడికి రాము. మీకు మా బరువు బాధ్యతల బెడద ఉండదని ఇదే హామీగా తీసుకో''


చదవడం పూర్తయ్యేసరికి నా కళ్ళు జలపాతాలయ్యాయి.

''ఛ..ఊర్కో'' అంటూ లక్ష్మి నన్ను భుజం తడుతూ అంది ''మీ అమ్మగారిని చూడాలని ఉంది'' అని.

''నేనీరోజు వెడుతున్నా. రేపు అమ్మ పుట్టినరోజు'' అని నేను చెప్పగానే ''ప్రసాద్, ఒక లీవ్ ఫామ్ అందుకో'' అని అటెండర్‌కి చెబుతూ లక్ష్మి పెన్ను తెరిచింది.

★

## కోల్డ్‌క్రీమ్



చలికాలం వచ్చిందంటే చాలు మనం కోల్డ్‌క్రీమ్ వాడతాం. ఈ కోల్డ్‌క్రీమ్‌ను గ్రీకు దేశస్థులు కనిపెట్టారు. ఆలివ్ ఆయిల్, మైనం, నీరు, గులాబిరేకులు కలిపి ఆ రోజుల్లో కోల్డ్‌క్రీమ్ తయారు చేసేవారు. నీరు ఆవిరి అవటం ద్వారా కూలింగ్ ఎఫెక్ట్ వస్తుంది కాబట్టి 'కోల్డ్‌క్రీమ్' అనే పేరు వచ్చింది. ఈనాడు మార్కెట్‌లో లభించే కోల్డ్‌క్రీమ్ తయారుచేయటంలో మౌళిక మార్పులు వచ్చినప్పటికీ తయారుచేసే మూలసూత్రం మాత్రం అనాటిదే.

## అదృశ్య గడియారం

ఇంగ్లండ్‌లోని శాలిస్‌బరీ కాథెడ్రల్ చర్చిలో ఒక అదృశ్య గడియారం వుంది. బయటకు కనిపించని ఈ గడియారం కొట్టే గంటలు మాత్రం అందరికీ వినిపిస్తాయి. ఆశ్చర్యంగా వుంది కదూ!

## జంతువులకు 'మమ్మీలు'

ప్రాచీన ఈజిప్షియన్లు మనుషుల శవాలనే కాదండోయ్- పెంపుడు జంతువుల్ని సైతం మమ్మీలుగా భద్రపరిచే వారంటే ఆశ్చర్యమే కదూ! పిల్లి, ఎద్దు, ఐబిస్ (పొడవాటి మెడ, కాళ్ళూ వుండే ఒకవిధమైన పక్షి)ల శవాల్ని కూడా మమ్మీలుగా చేసేవారు. ఎందుకంటే ఈ జీవులు ఎంతో పవిత్రమైనవని వాళ్ళ భావన.

## పిట్టకొంచమే కానీ..

నాలుగున్నర అంగుళాల పొడవు 15 గ్రాముల బరువుగల వాస్పర్ అనే పక్షి కెనడా నుంచి సౌత్ అమెరికాకి సునాయాసంగా ప్రయాణం చేస్తుంది. పక్షి చిన్నదే అయినా ఇది ఎగిరేదూరం మాత్రం కష్టమైనది. కెనడా నుంచి సౌత్ అమెరికా 4800 కిలోమీటర్ల దూరంలో వుంది. ఇంత దూరాన్ని ఇవి ఎగిరి కెనడా నుంచి సౌత్ అమెరికాకు చేరుకుంటాయి.

- భూక్యా గోపీనాయక్

